క్లుప్తంగా

నేడు విత్తనాలు పంపిణీ

కుంటాల: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తామని ఏవో సోమలింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీ పోను 30 కిలోల బస్తా ధర రూ.843 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆధార్, పట్టాదార్ పాసుపుస్తకాల జిరాక్స్‌లను తీసుకొచ్చి విత్తనాలు తీసుకెళ్లాలని అన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

లోకేశ్వరం: డిసెంబరు 2022 నాటికి భూముల రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని కొత్తగా పట్టాదార్ పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో గణేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. క్లస్టర్ ఏఈవో వద్దకు నూతన పాస్‌పుస్తకం, బ్యాంకుఖాతా, ఆధార్ జిరాక్స్‌లను తీసుకెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు.

దళితబస్తీ భూములు ఇవ్వాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

కుభీర్: తమకు దళితబస్తీ పథకం కింద భూములు ఇవ్వాలని మండలంలోని సొన గ్రామానికి చెందిన పలువురు దళితులు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వంబర్‌కు వినతిపత్రం అందించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ పథకం వర్తించలేదని.. తమకు న్యాయం చేయాలని కోరారు.

సన్మానం

నిర్మల్‌ఖిల్లా: ఇటీవల పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన జిల్లా కేంద్రానికి చెందిన కరాటే విద్యార్థులను సోమవారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. జి.అక్షిత, ఎ.శైలజ, జి.ఐశ్వర్య అనే విద్యార్థినులు స్థానిక సోఫీనగర్ గురుకులంలో చదివారు. జపాన్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు చుక్క ధర్మరాజు, అసోసియేషన్ కార్యదర్శి తేజేంద్ర సింగ్, అమ్ముల భూషణ్, వంశీ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెకూ హస్తం


మాట్లాడుతున్న ఆనంద్‌రావ్ పటేల్

తానూరు: మండలంలోని దౌలతాబాద్, ఖర్బాలా గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ నాయకులు సిందే ఆనంద్‌రావ్ పటేల్.. కార్యకర్తలకు వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ తిరిగి వివరించాలన్నారు. సంజీవ్ రావ్ పటేల్, ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అంజద్, దిగాంబర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు పరిశీలన

కుంటాల: మండలంలోని కల్లూర్, విఠాపూర్, అందకూర్, పెంచికల్‌పాడ్, కుంటాల గ్రామాల్లోని వరి, మొక్కజొన్న కేంద్రాలను ఆర్ఐ విజయ్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై నిర్వాహకులకు సూచించారు.

రాజీయే రాజమార్గం

ఖానాపూర్: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే రాజమార్గమని ఖానాపూర్ సీఐ నారాయణనాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఖానాపూర్ కోర్టులో జడ్జి నితిన్ అధ్యక్షతన జరిగిన సమన్వయ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఖానాపూర్ సర్కిల్ పరిధిలోని పోలీస్‌శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 10న జరిగే లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని కేసుల నుంచి ఉపశమనం పొందాలని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకునే వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఆర్.శంకర్, రజినీకాంత్, రాజు తదితరులు ఉన్నారు.

బాసర ఆలయ ఆవరణలో శ్రమదానం

భైంసాటౌన్: బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ఆవరణలో సోమవారం అధికారులు, సిబ్బంది శ్రమదానం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఈవో, ఏఈవో, వాగ్దేవి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

దిలావర్‌పూర్: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు శైలేశ్వర్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజు, సర్పంచ్ వీరేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కాదం చక్రధర్, ప్రధాన కార్యదర్శి కోడె ముత్యం, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా మొక్కలు నాటాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్
- గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు అవగాహన ర్యాలీలు


లోకేశ్వరంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది


ఖానాపూర్ అటవీశాఖ అర్బన్‌పార్కులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్, పక్కన సిబ్బంది

ఖానాపూర్: పర్యావరణ పరిరక్షణకు ఇంటింటా మొక్కలు నాటాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఖానాపూర్ పీఏసీఎస్‌తోపాటు సత్తనపల్లి రైతువేదికలో అన్నదాతలకు జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని అటవీశాఖ అర్బన్ పార్కులో పర్యావరణ దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఎఫ్ఆర్‌వో వినాయక్, పీఏసీఎస్ చైర్మన్లు అమంద శ్రీనివాస్, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజేందర్, రామునాయక్, శంకర్, గజేందర్, ప్రదీప్, శ్రీనివాస్, మోహిద్ తదితరులు ఉన్నారు. ఖానాపూర్ పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీడీపీవో సరిత, సూపర్‌వైజర్ శ్రీలత, టీచర్లు సంపూర్ణ, వరలక్ష్మి, ఆర్.విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

పెంబి: పెంబి రేంజ్, తాండ్ర రేంజ్ పరిధిలోని అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. రేంజ్ కార్యాలయం నుంచి పెంబి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అటవీ అధికారులు అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఎఫ్ఆర్‌వో రామకృష్ణరావు, డీఆర్వో ప్రతాప్‌నాయక్, ఎఫ్ఎస్‌వోలు ప్రభాకర్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కడెం: మండలంలోని కొత్తమద్దిపడగలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మామిడి, సీతాఫలం, జామ తదితర పండ్ల మొక్కలు నాటారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ డీపీవో లక్ష్మణ్, సర్పంచ్ ప్రవీణ్, కార్యదర్శి నరేశ్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని ఎఫ్ఎస్ఓ క్వార్టర్స్ ఆవరణలో ఎంపీపీ కొండ్ర రేఖ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ అలేఖ్య, ఎఫ్‌బీఓ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని దివ్యనగర్‌లో వైష్ణవి అపార్ట్‌మెంట్ వాసులకు సోమవారం మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్, పలువురు సిబ్బంది ఉన్నారు.

లక్ష్మణచాంద: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ ఎఫ్ఆర్వో నజీర్‌ఖాన్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చామన్‌పెల్లిలో రామాలయం పరిసరాల్లో డీఆర్‌డీవో ఏపీడీ వోస ప్రసాద్‌తో కలిసి మొక్కలు నాటారు. జెడ్పీటీసీ రాజేశ్వర్, చామన్‌పెల్లి సర్పంచ్ గంగాధర్, ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరుద్దీన్, ఏపీవో ప్రమీల, రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని ఎంపీడీవో సోల్‌మాన్ రాజ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఏపీవో జగన్నాథ్, ఈసీ అనిల్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.


కడెం మండలం కొత్తమద్దిపడగలో..

తానూరు: పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీవో మోహన్‌సింగ్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, టీఏలు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైల ఉందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు లఅన్నారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ యాకుబ్ అలీ, మెప్మా సిబ్బంది ఉన్నారు.


నిర్మల్‌లో అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది


మొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీపీ రేఖ


భైంసాలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు


లక్ష్మణచాంద మండలం చామన్‌పెల్లిలో..


తానూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సమస్యలు పరిష్కరించాలి

ఖానాపూర్: ప్రభుత్వ పథకాలకు అవసరమైన పెండింగ్ రేషన్‌కార్డుల సమస్యను పరిష్కరించడంతోపాటు కొత్త రేషన్‌కార్డులను వెంటనే జారీ చేయాలని ఎంఐఎం పార్టీ ఖానాపూర్ పట్టణ నాయకుడు అఖిల్ అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీటీ మంజులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఫ్సర్, షేక్ షారు, కైఫ్ తదితరులు ఉన్నారు.

ప్రశంస పత్రం అందజేత

సోన్: జిల్లా కేంద్రంలోని దివ్యాగార్డెన్‌లో సోమవారం విద్యుత్‌శాఖ ప్రగతి నివేదిక కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న సోన్ మండల జేఎల్ఎం హైదర్.. కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. హైదర్‌ను పలువురు అభినందించారు. ఆర్డీవో స్రవంతి, ఎస్ఈ రేవంత్ చౌహాన్, రవి, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండల అధ్యక్షురాలిగా సుజాత

పెంబి: ఎమ్మెల్యే రేఖానాయక్ ఆదేశాల మేరకు పెంబి మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా రేంజర్ల సుజాతను సోమవారం వైస్ ఎంపీపీ గంగా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎంపీటీసీ రామారావు, ఇస్మాయిల్, రాజేందర్, పెద్దయ్య తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ బీజేపీ

ముధోల్: ఇంటింటికీ బీజేపీ–గడపగడపకూ మోహన్‌రావు పటేల్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఆష్టా గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా మోహన్‌రావుపటేల్ గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. జాదవ్ సుభాశ్ ఉన్నారు.

నిధులు మంజూరు

కుంటాల: మండలంలోని లింబా(బి) గ్రామంలోని శివాలయ నిర్మాణం కోసం రూ.12లక్షలు కేటాయించారు. పొలాలకు వెళ్లే రోడ్డు నిర్మించేందుకు మరో రూ.3.50 లక్షలు కేటాయించారు. సోమవారం ఎమ్మెల్యేను తన నివాసంలో గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాత్రి, సర్పంచ్ మల్లేష్, ఉపసర్పంచ్ శ్రీను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోనే 24 గంటల కరెంట్

ఖానాపూర్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే అన్ని రంగాలకు 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని జేకే ఫంక్షన్‌హాల్‌లో విద్యుత్ ప్రగతిపై జరిగిన వేడుకల్లో కళాకారుల ఆటాపాటలు అలరించాయి. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వీడియోను వీక్షించారు. పలు విభాగాల్లో సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఈ నాగరాజు, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ తిరుపతి, అంకం రాజేందర్, కలీల్, పుప్పాల శంకర్, పుప్పాల గజేందర్, కావలి సంతోష్, తొంటి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బాధితులను ఆదుకుంటాం

పెంబి: మండలంలోని పెంబితాండ గ్రామంలో ఆదివారం గాలివాన బీభత్సానికి దెబ్బతిన్న 15 ఇళ్ల కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే రేఖానాయక్ పరామర్శించారు. అన్ని విధాల ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణమే సాయం అందించాలని తహసీల్దార్ శ్రీధర్‌కు సూచించారు. కలెక్టర్‌తో మాట్లాడి తక్షణసాయం కింద రూ.ఎనిమిది వేలను ప్రకటించారు. అర్హులకు గృహలక్ష్మి పథకం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణ విలాస్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, పుప్పాల శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రామారావ్ తదితరులు ఉన్నారు.


విద్యుత్‌శాఖ కార్యక్రమాలు వీక్షిస్తున్న రేఖానాయక్

సర్కారు బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలి

కడెం: అన్ని సౌకర్యాలు ఉన్న సర్కారు బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలని కడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అరుణ అన్నారు. సోమవారం మండలంలోని వకీల్‌నగర్, గొండుగూడ, చిన్నక్యాంప్ గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుడు రాజేశ్‌నాయక్ ఉన్నారు.

కుభీర్: మండలంలోని బెల్గాంలో ఉపాధ్యాయులు బడుల్లో అందుతున్న సౌకర్యాలను వివరించారు.

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లిలో సోమవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. హెచ్ఎం నర్సయ్య తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్, పొట్టపెల్లి, పీచర, బాబాపూర్, లక్ష్మణచాంద, పార్‌పెల్లి, మల్లాపూర్ వంటి గ్రామాల్లో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగింది. సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.


లక్ష్మణచాంద: రాచాపూర్ ర్యాలీలో ఉపాధ్యాయులు

వడ్యాల్ ప్రధానోపాధ్యాయుడు అశోక్ వర్మ, ఉపాధ్యాయులు అరవింద్‌కుమార్, శ్రీనివాస్, హంసలత, సీఆర్పీలు సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని ఎల్వీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఐదో తరగతి పూర్తి చేసిన పిల్లలను జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు భూమన్నయాదవ్, ఉపాధ్యాయులు.. పోషకులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు మాధవ్‌రావ్, సుదర్శన్, పాఠశాల చైర్మన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధ్యాపకుల ప్రచారం..

లోకేశ్వరం: ప్రైవేటుకు దీటు ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని అధ్యాపకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పిప్రి, నగర్ గ్రామాల్లో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ కళాశాలలో అందుతున్న సౌకర్యాలను వివరించారు. ఆయా గ్రామాల్లో ఉన్న 35 మంది విద్యార్థులకు గాను 25 మందిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించినట్లు పేర్కొన్నారు. అధ్యాపకులు చిన్నయ్య, విఠల్, శ్రీనివాస్, పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

కుభీర్: మండలంలోని జామ్‌గాం, దొడర్నా గ్రామాల్లో కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని కోరారు. అధ్యాపకులు సంపత్, శ్రీనివాస్, భాస్కర్, రమేశ్, హన్మంత్, శివరాజ్, నర్సయ్య, శేఖర్ పాల్గొన్నారు.

మొక్కలు ఎండుతున్నాయ్..!

- ప్రకృతివనాలపై కానరాని పర్యవేక్షణ
- నిర్వహణను గాలికొదిలేసిన సిబ్బంది
- దెబ్బతిన్న ఫెన్సింగ్
- పశువులకు ఆహారంగా మారుతున్న వైనం


గొడ్సరలోని గ్రీన్ పార్కు దుస్థితి


జామ్‌గాం బృహత్ వనంలో ఎండుతున్న మొక్కలు

కుభీర్: పచ్చదనం పెంపొందించడంతోపాటు ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు ప్రభుత్వం పల్లె ప్రకృతివనం, బృహత్ ప్రకృతివనం, గ్రీన్‌పార్కులను ఏర్పాటు చేసింది. కానీ గ్రామాల్లో వీటి నిర్వహణ సరిగా లేక పలు చోట్ల మొక్కలు ఎండిపోయి అధ్వానంగా మారాయి. నీటిని అందించకపోవడంతో మొక్కలు చనిపోతున్నాయి. కొండ ప్రాంతం వద్ద ఏర్పాటు చేసిన బృహత్ ప్రకృతివనం చుట్టూ ఫెన్సింగ్ వేశారు కానీ నీటిని అందించడం లేదు. మరికొన్ని చోట్ల కంచె ఏర్పాటు చేయకపోవడంతో నాటిన మొక్కలు పశువులకు ఆహారంగా మారుతున్నాయి. చాలా గ్రామాల్లో అధికారులు వీటి పర్యవేక్షణను గాలికొదిలేశారనే ఆరోపణలున్నాయి.

కుభీర్ మండలంలో..

కుభీర్ మండలంలో 41 పంచాయతీలున్నాయి. గ్రామానికో ప్రకృతివనం, గ్రీన్‌పార్కు ఏర్పాటు చేశారు. మండలానికి ఐదు బృహత్ ప్రకృతి వనాలు మంజూరవగా బెల్గాం, జామ్‌గాం, కుప్టి గ్రామాల్లో మూడు ఏర్పాటు చేయగా మరో రెండింటికీ స్థలం దొరకక ఏర్పాటు చేయలేదు.

నిర్వహణ గాలికి..

గొడ్సర, కుభీర్‌లోని గ్రీన్ పార్కులు, బెల్గాం, జామ్‌గాం గ్రామాల్లోని బృహత్ ప్రకతి వనాల్లో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి.

జామ్‌గాంలో..

జామ్‌గాంలో ఎనిమిది ఎకరాల్లో బృహత్ ప్రకతి వనం ఏర్పాటు చేశారు. రెండేళ్ల కిందట ఫెన్సింగ్ వేసి 40 వేల మొక్కలు నాటారు. ప్రారంభంలో పంచాయతీ ట్యాంకర్‌తో నీటిని అందించడంతో మొక్కలు ఏపుగా పెరిగాయి. ఈ వనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, కార్యదర్శికి ఉత్తమ అవార్డులు అందజేశారు. ప్రస్తుతం నీరు అందక మొక్కలు ఎండిపోతున్నాయి.

కుభీర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రీన్ పార్కులో నాటిన మొక్కల్లో చాలా వరకు ఎండిపోయాయి. గొడ్సరలో పల్లె దవాఖానా వెనకాల ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. కానీ కొందరు గ్రామస్తులు అందులో పశువులను కట్టేయడంతో మొక్కలన్నీ చనిపోయాయి.

బెల్గాం, బెల్గాం తండా పరిధిలో గుట్ట ప్రాంతంలో ఏర్పాటు బృహత్ ప్రకతి వనం ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. రోడ్డుకు కుడివైపు నాటిన మొక్కలు పెరిగాయి. ఎడమవైపు నాటినవి ఎండిపోయాయి.

అధికారులు పట్టించుకోవాలి..

వనాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసినా స్తంభాలు కూలిపోవడంతో మొక్కలను పశువులు తినేస్తున్నాయి. జామ్‌గాంలో కొండ ప్రాంతంలో బృహత్ ప్రకృతివనం ఏర్పాటు చేయడంతో మొక్కలకు నీరు అందడం లేదు. ఇప్పటికైనా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ మొక్కలు ఎండిపోకుండా పంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజాధనం వృథా



ప్రకృతివనాల్లో నాటిన మొక్కలకు నీటిని అందించకపోవడంతో చనిపోతున్నాయి. దీంతో ప్రజాధనం వృథా అవుతుంది. అధికారులు స్పందించి నీరు అందేలా చర్యలు తీసుకోవాలి. –నాగేందర్, కుభీర్

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



మొక్కలను పశువులు తినకుండా ప్రకృతి వనాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. చెట్లుగా మారే వరకు దృష్టి సారించాలి. అన్ని గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మొక్కలకు నీటిని అందించాలి. – బంక బాబు, కుభీర్

ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తాం

జామ్‌గాంలో బృహత్ ప్రకృతి వనం కోసం ఏర్పాటు చేసిన స్థలం కొండ ప్రాంతంలో ఉండటంతో మొక్కలు ఎదగడం లేదు. పంచాయతీ అధికారులతో మాట్లాడి ట్యాంకర్ ద్వారా నీరు అందేలా చూస్తాం. మిగతా గ్రామాల్లోనూ నాటిన మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

– హరిలాల్, ఏపీవో, కుభీర్

‘సదర్మాట్ కాలువ నిర్మాణంలో విఫలం’

ఖానాపూర్: ఖానాపూర్, కడెం మండలాల రైతుల జీవనాధారమైన సదర్మాట్ బ్యారేజీ నుంచి ఏడు కిలోమీటర్ల మేర ప్రత్యేక కాలువ ఏర్పాటు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. మండలంలోని మస్కాపూర్ సీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీజేపీ మండల, పట్టణ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఖానాపూర్ మండలం మేడంపల్లి లో నిర్మించాల్సిన బ్యారేజీని ఎమ్మెల్యే తన స్వంత భూములకు నీటిని మళ్లించేందుకే మామడ మండలం పొన్కల్‌కు తరలించారని ఆరోపించారు. ఖానాపూర్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పడాల రాజశేఖర్, పెంబి జెడ్పీటీసీ జానుబాయి, మండల, పట్టణ అధ్యక్షులు ప్రకాశ్, సంతోశ్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంపీ రాథోడ్ రమేష్

ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశం

భైంసాటౌన్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఓబీసీ మోర్చా భైంసా మండల, పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి నర్సాగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు భోజన్న, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పోశెట్టి, నాగనాథ్, పట్టణాధ్యక్షులు మల్లేశ్, ఓబీసీ మండలాధ్యక్షులు దత్తురాం తదితరులున్నారు.

ఘనంగా భీమన్న జాతర

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో సోమవారం భీమన్న జాతర నిర్వహించారు. గజాలకు గోదావరిలో పుణ్యస్నానం అనంతరం ఆలయంలో ప్రతిష్ఠించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహసభ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూజారులు పాతర్ల హరీశ్, చిన్నయ్య, సభ్యులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర ఆలయంలో పూజలు

కుంటాల : మండలంలోని సూర్యాపూర్ రాజరాజేశ్వర ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బక్కి శేఖర్ ఆధ్వర్యంలో అన్నపూజ, అభిషేకం కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కి సునీత, భోజన్న, మాజీ ఎంపీటీసీ పెద్దింటి పోశెట్టి, మాణిక్‌రావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

లోకేశ్వరం : ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సంఘం మండల అధ్యక్షురాలు ఆనంద కుమారి సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యులు కమలేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా ఉద్యోగ భద్రత, పీఆర్సీతో కూడిన వేతనం అందించాలని కోరారు. ఆశా కార్యకర్తలు స్వప్న, నవనీత, సబిత, రాణి, మమత, గోదావరి, దేవపాల పాల్గొన్నారు.

కుంటాల : ఆశా కార్యకర్తలకు పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం కుంటాల పీహెచ్‌సీ ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం వైద్యురాలు శృతిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇంద్రమాల, శ్రీలత, సంతోషిమాత, రేఖ, సుజాత, విజయ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల విభాగం

కుంటాల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని అధికారులు పేర్కొన్నారు. తహసీల్దార్ ఎంఏ కలీం, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఏవో సోమలింగారెడ్డి, డీటీ నరేష్‌గౌడ్ తదితరులున్నారు.